ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం | 14 | మే | 2025 | పేజీలు: 6

## సార్వత్రిక సమ్మెలో ప్రతీ కార్మికుడు పాల్గొనాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సిర్రాదేవేందర్ సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్స్ విడుదల



6

### రైతులకు ఇబ్బందులు లేకుండా

# జొన్నలు కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### బేల సబ్ మార్కెట్ యార్డు జొన్నల కోనుగోలు కేంద్రం సందర్శన



**ఆదిలాబాద్ బ్యూరో మే 13, (ప్రజా జ్యోతి)** రైతుల కు ఎలాంటి ఇబ్బంది లూ కలగకుండా జొన్నలు కొ నుగోలు చేయాలని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం బేల మండల మార్కెట్ యార్డులోని జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగో లు ప్రక్రియ పకడ్బందీగా చేప ట్టాలని అధికారులను ఆదేశిం చారు. కలెక్టర్ రైతులతో మా ట్లాడి వారి సమస్యలను తెలు సు కున్నారు,జొన్నలకొనుగోలు ప్రక్రియ ఈ నెల చివరి నాటికి , జూన్ మొదటి వారంలో తప్ప నిసరిగా పూర్తి చేయాలనీ ఆ న్నారు. హమాలీల కొరత, లా రీల కొరత, తదితర సమస్యల పై ఆరా తీసి వెంటనే సమస్య లను పరిష్కరించాలని , రేపటి లోగా హమాలీలు కేంద్రానికి వ చ్చేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. జి ల్లాలో 16 కోనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరిగిం దని, ఇంకా అదనంగా రెండు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ ఏడా ది జొన్న పంట అధికంగా వేయ డం జరిగిందనీ, సుమారుగా 7, 8 లక్షలు పండించడం జరిగిం దనీ



ఆన్నారు.హమాలి చార్జెస్, స్టిచింగ్ చార్జెస్ నిబంధనల ప్ర కారం తీసుకోవాలని, అధికం గా తీసుకుంటే చర్యలు తీసుకో వడం జరుగుతుందని తెలిపా రు. వేరే రాష్ట్రం నుండి మన జి ల్లాకు జొన్నలు రాకూడదు, మ న జిల్లా రైతులకు మాత్రమే జొ న్నలు కోనుగోలు చేయాలని, దళారులు ఎవరైనా వేరేరాష్ట్రం నుండి జొన్నలు తీసుకుని వస్తే వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డిసిఓ మోహన్ నాయక్, సంభందిత అధికారు లు, రైతులు, తదితరులు ఉ న్నారు.

## మే మాసంలోనే జొన్నలు పూర్తిగా కొనుగోలు చేయాలి

### ఎమ్మెల్యే పాయల్ శంకర్



4

## నేడు ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

### గ్రామ, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక విధివిధానాల వివిధ పార్టీ అంశాలపై చర్చ

### ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి



ఖానాపూర్ మే 13( ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత సమావేశం బుధవారం స్థానిక జె కె ఫంక్షన్ హాల్ లో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని దీనికి ..మిగతా 5లో



## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**బెల్లంపల్లి, మే 13(ప్రజాజ్యోతి)** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా(ఐపీఎస్) ఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మంగళవారం సాయింత్రం తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీబీ మాట్లాడుతూ ఏ పండుగలు వచ్చినా ప్రజలందరూ ఐకమత్యంతో కులమత బేధాలు లేకుండా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. బక్రీద్ పండుగ వస్తున్న నేపథ్యంలో ముందస్తుగా ముస్లిం మత పెద్దలతో కలిసి ఈ శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ప్రజల రక్షణ కొరకు తమ పోలీస్ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఏదైనా సమస్యలు ఉన్న తక్షణమే పోలీసు వారికి లేదా (డయల్ 100) కి సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి,తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ ,మాదరం ఎస్సైసౌజన్య ముస్లిం మత పెద్దలు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజల రక్షణ కోసమే పోలీసులు

### రేపల్లెవాడ సమీపంలో అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ఏర్పాటు

**బెల్లంపల్లి, మే 13(ప్రజాజ్యోతి)** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జ (ఐపీఎస్) ఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మంగళవారం రోజున తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేపల్లెవాడ జాతీయ రహదారి ఎన్ హెచ్ 363పై మంచిర్యాల జిల్లా సరిహద్దు చెక్పోస్టును ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ వస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతలో భాగంగా ముందస్తుగా చెక్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ప్రతిరోజు 24 గంటల పాటు ఈ చెక్ పోస్ట్ వద్ద తమ సిబ్బంది తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.తనిఖీ సమయంలో ప్రతి ఒక్కరు తమ సిబ్బందికి సహకరించాలని లేనియెడల వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అత్యవసర ఆపద సమయాల్లో కానీ ఏదైనా ప్రమాదం జరిగిన తక్షణమే పోలీసు వారికి లేదా (డయల్ 100) కి సమాచారం 8712656575 అందించాలన్నారు. ఏసీపి వెంట తాండూర్ సి ఐ కుమార్ స్వామి ,ఎస్సై కిరణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఇద్దరి అరెస్ట్

### వ్యవసాయ భూమిలో అంతర్ పంటగా గంజాయి పెంపకం

### కఠిన చర్యలు తీసుకుంటాం ఏఎస్పీ రాజేష్ మీనా వెల్లడి

**ఖానాపూర్ మే 13 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరిజన గ్రామాల్లో వ్యవసాయ భూమిలో అంతర్ పంటగా గంజాయిని పెంచుతున్న ఇద్దరినీ అరెస్టు చేసినట్లు నిర్మల్ ఎ ఎస్పి రాజేష్ మీనా తెలిపారు పెంబి ఎస్సై హనుమాన్లు ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ ఆధ్వర్యంలో వీళ్ళను మాటవేసి పట్టుకున్నామని ఇందులో కొమరం దొండరావు, మెగావత్ కైలాష్ ఇద్దరినీ మొదట అదుపులో తీసుకొని పూర్తి విచారణ చేసి అరెస్టు చేశామన్నారు పెంబి గిరిజన మండలంలోని గోధుమల గ్రామంలో కూరగాయల చెట్ల మధ్యలో ఉన్న 14 గంజాయి మొక్కలను గుర్తించామన్నారు అలాగే పోచంపల్లి శివారులోని వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంట మధ్యలో గంజాయి మొక్కలను గుర్తించామని వీరిద్దరూ వ్యవసాయదారులు సులభంగా డబ్బు సంపాదిస్తామని అత్యాశతో మూడు నెలల క్రితం ఒక గుంటలో మొక్కను పెంచుతున్నారన్నారు ఈ విషయాన్ని ఎస్పీ జానకి షర్మిలకు సమాచారం అందించగానే ఎస్పీ రాజేష్ మీనా పెంబి ఎస్సై హనుమాన్లు తో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా వీళ్లను పట్టుకోవడం జరిగిందా అన్నారు మత్తు సంబంధిత పదార్థాలు అమ్మిన సాగుచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎ ఎస్పి రాజేష్ మీనా హెచ్చరించారు




# ఖానాపూర్‌లో వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు పాదపూజ

### సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలి

### వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహాజన్ జితేందర్

**ఖానాపూర్ మే 13( ప్రజా జ్యోతి)** నేటి పిల్లలకు సమాజంలో సంస్కృతి సాంప్రదాయాలను తెలియ చెప్పాలని ఆర్యవైశ్య డిప్యూటీ గవర్నర్ మహాజన్ జితేందర్ అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ని శ్రీ వాసవి మాత ఆలయంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు శ్రీమతి ఇరుకుల్ల మమత-రామకృష్ణల పెళ్లిరోజు సందర్భంగా వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహజన్ జితేందర్ ఆధ్వర్యంలో పిల్లలచే వాళ్ల తల్లిదండ్రులకు పాద పూజ తొ పాటు తల్లిదండ్రులకు శాలువాలతో సన్మాన కార్యక్రమం వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారుమారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లలను మంచి విలువలతో తీర్చిదిద్దడానికి మన సంస్కృతి సాంప్రదాయ పద్ధతులను తెలియపరచడానికి పాదపూజ కార్యక్రమాన్ని చేపట్టారు కార్యక్రమం అనంతరం, ఆలయ అర్చకులు సరస్వతి అభిషేక్ శర్మ ని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహజన్ జితేందర్, వాసవి క్లబ్ అధ్యక్షులు చిటికేసి రవీందర్, ప్రధాన కార్యదర్శి



చిటికేసి సతీష్ కుమార్, కోశాధికారి కూరగాయల సతీష్ కుమార్, వనితా క్లబ్ అధ్యక్షురాలు కట్కం స్వరూప రాణి, ప్రధాన కార్యదర్శి నీలి శ్రీలత, మహిళా సంఘం అధ్యక్షురాలు గోలి పద్మజ వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు తొ పాటు పట్టణ ఆర్యవైశ్య సంఘ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు

# పారిశుభ్రత పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం

### రెండో రోజు జన్నారంలో ఎమ్మెల్యేబొజ్జు పటేల్ శ్రమదానం

**ఖానాపూర్ మే 13 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్గంలోని జన్నారం మండల కేంద్రంలో రెండవ రోజు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ శ్రమదానం కొనసాగించారు ప్రతి ఒక్కరూ పరిసరాల చుట్టూ పారిశుభ్రత పాటించాలని శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.మంగళవారం జైబాపు...జైభీం...జై సంవిధాన్... కార్యక్రమాన్ని నిర్వహించారు.హరిత రిసార్ట్ నుండి బస్టాండ్ వరకు పాదయాత్ర చేపట్టి,శ్రమదానం నిర్వహించారు.రోడ్డుకు ఇరువైపుల గల చెత్త చేదారాన్ని తొలిగించారు.మురికి కాలువలను శుభ్రం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రతి ఒక్కరు గడపాలంటే స్వచ్ఛతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.స్వచ్ఛత పాటిస్తేనే రోగాల బారిన పడకుండా ఉంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,చెత్త చేదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.ప్లాస్టిక్ వల్ల భూకాలుష్యం పెరిగి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మహాత్మా గాంధీ,అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో హక్కుల సాధనకై పోరాడాలన్నారు. బీజేపీ మత రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు.రాజ్యాంగమే



సర్వోత్తమైనదని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జీసిసి చైర్మన్ తిరుపతి,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### సమ్మె నోటిస్ ను నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది.

### దేశ వ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలి - సీఐటీయూ పిలుపు

**బెల్లంపల్లి, మే 13(ప్రజాజ్యోతి)** సిఐటియు ఆధ్వర్యంలో మే 20న జరిగే దేశా వ్యాప్త సమ్మె నోటిస్ ను మంగళవారం రోజున మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది.కార్మికుల హక్కుల సాధనకై, 8 గంటల పని విధానానికై , కార్మికుల చట్టాలను కాపాడుకోవడం కై, కేంద్ర బిజెపి ప్రభుత్వం తేచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో మంచిర్యాల నగరపాలక సంస్థలోని మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయగలరని సిఐటియు పిలుపునిస్తుంది.




# బస్టాండ్‌లో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 13 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నట్టు సమాచారాన్ని సేకరించిన టౌన్ సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్పీ జానకి షర్మిలకు పక్క సమాచారం తెలిపిన వెంటనే స్పందించి ఏ ఎస్ పి రాజేష్ మీనన్ ఆధ్వర్యంలో టౌన్ సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై సాదిక్ సిసిఎస్ సిబ్బందితో ప్రత్యేక టీ మ్ ఏర్పాటు చేసి షేక్ నిజాముద్దీన్ ని అదుపులకు తీసుకొని విచారించి అతని వద్దనున్న 200 గ్రాముల నల్ల కవర్లోని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు నిజాంబాద్ ప్రాంతంలో కొనుగోలు చేసి నిర్మల్ ప్రాంతంలో అమ్మడం జరుగుతుందని నిందితుడు తెలిపినట్లు ఎస్పీ రాజేష్ మినా తెలిపారు పూర్తిస్థాయిలో కేసు విచారణ దర్యాప్తు చేస్తున్నామన్నారు

# ఎర్వచింతల గ్రామంలో పిఎసిఎస్ సీఈవో నిర్బంధం

**ఖానాపూర్ మే 13 (ప్రజాజ్యోతి)** వడ్ల కొనుగోలు లో ఒక తోకలకు పాల్పడుతున్నారని ఖానాపూర్ మండలం ఎరువచింతల గ్రామంలో పి ఎ సి ఎస్ సి ఇ ఓ ఆశాన్నను ఒక రూమ్ లో వేసి మంగళవారం నిర్బంధించారు మండలంలోని పక్క కొనుగోలు కేంద్రాల్లో ఇస్తున్న ధరలకు అతి తక్కువగా చెల్లించి రైతులను మోసం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు

## కంటి పరీక్ష నిపుణులు కొంకటి అంజయ్యనీ

# సన్మానించిన తాజ్ బాబా సేవ సమితి





**బెల్లంపల్ల,మే 13(ప్రజాజ్యోతి)** ఉచిత కంటి పరీక్ష శిబిర%శీ% మంగళవారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో శాంభవి ఐ విజన్ సెంటర్ బెల్లంపల్లి ఆవరణంలో ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం ఈ కార్యక్రమంలో 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 15 మంది శుక్లాలను గుర్తించి వారిని ల్లయన్స్ ఐ హాస్పిటల్ లో ఉచిత కంటి ఆపరేషన్ చేయించబడును అని క్లబ్ ట్రెజరర్ %శ్రీఱశీఅ% ఆదర్శ్ వర్ధన్ రాజ్ మరియు క్లబ్ సెక్రటరీ %శ్రీఱశీఅ% పైడాకుల రాజన్న తెలిపారు. మరియు కంటి పరీక్ష నిపుణులు కొంకటి అంజయ్య, మాజీ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, తాజ్ బాబా వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ మరియు, శాంభవి ఐ విజన్ సెంటర్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# భాజపా పట్టణ అధ్యక్షుడిగా నరేష్ నియామకం



**మందమర్రి , మే 13 ( ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సప్పిడి నరేష్ భాజపా జిల్లా నాయకులకు కృత్ఞతలు తెలిపారు. మంగళవారం పట్టణంలో ప్రెస్ క్లబ్ వేదికగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ తో పాటు సీనియర్ నాయకులు సంజీవరావు పాల్గొని మాట్లాడారు. సప్పిడి నరేష్ మాట్లాడుతూ పట్టణ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్, మాజీ అధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్ లకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మందమర్రి పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని స్థానిక ఎమ్మెల్యే మందమర్రి పట్టణ అభివృద్ధినీ మరిచిపోయారని ఆరోపించారు. నియోజకవర్గంలో పాలకులు మారుతున్న ఈ ప్రాంతం అభివృద్ధి కావడం లేదని తోళ్ళ పరిశ్రమ స్థాపన లేక భూములు కబ్జాకు గురవుతున్నాయి అని అన్నారు. పట్టణ బిజెపి అధ్యక్షుడిగా పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి ప్రజల వెంటే తను ఉంటానని హామీ ఇచ్చారు. బిజెపి సీనియర్ నాయకుడు దేవరనేని సంజీవరావు మాట్లాడుతూ భారతదేశంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలో దేశం ఐదవ ఆర్థిక శక్తిగా రూపొందిందని అన్నారు. దేశ ప్రజలకు రక్షణ భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోనే లభిస్తుందని ప్రజలందరూ గుర్తించారని ప్రజల రక్షణ దేశ అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దీక్షితులు, ఇతర నాయకులు మల్యాల రాయమల్లు, దార రవి సాగర్, రోడ్డ మోహన్, పోతునూరి రాజేందర్, కర్రావుల వినయ్, రంగు శ్రీనివాస్, కోట్ల తిరుపతి, సత్యం బాబు, జుక్కల మహేష్, వెంకటరమణ చారి, శ్రీనివాస్, రమేష్, ఉమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను విద్యావంతులుగా

# తీర్చిదిద్దాల్సిన బాధ్యత పోషకులదే

### మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి నదీమ్ అహ్మద్

**జైనూర్ మే 13 (ప్రజాజ్యోతి)** పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పోషకులదేనని మైనారిటి సంక్షేమ శాఖ జిల్లా అధికారి నదీమ్ అహ్మద్ అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల కోసం నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్రంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసిందని, ఈ పాఠశాలల్లో అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్య బోధన జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి పిల్లలను మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించి ఉన్నత చదువులు చదివిపించి విద్య వంతులుగా తీర్చిదిద్దాలన్నారు. కాగజ్నగర్ లో ఉన్న బాలుర మైనారిటీ పాఠశాలలో ఇంటర్ వరకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని, బాలికల కోసం ఆసిఫాబాద్, జైనూర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఆర్ ఎల్ సి పుష్పలత, అకాడమిక్ కోఆర్డినేటర్ రిజ్వాన్, పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబు తాలిబ్, సన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శేఖ్ రషీద్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్, నాయకులు షేక్ హైదర్, ఖదీర్,ఇక్బాల్, మౌలానా దస్తగిర్,సయ్యద్ ముబీన్ తదితరులున్నారు.







# మనోవేదనతో వ్యక్తి ఆత్మహత్య

**భార్య మరణంతో మనస్థాపం**

**మనోవేదనను భరించలేక భర్త మృతి**

**బోథ్, సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్**

**బోథ్, మే 13 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని నక్కల వాడ గ్రామపంచాయతీ పరిధిలోని రేండ్ల పల్లె గ్రామానికి చెందిన మేస్త్రం వెంకటేశ్వర్ 31సం,లు అనే వ్యక్తి మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు బోథ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ మృతుని తండ్రి సుదర్శన్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వివరాలను తెలుపుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఆయన భార్య అనారోగ్యంతో మరణించినట్టు పేర్కొన్నారు. దీంతో వెంకటేశ్వర్ భార్య మరణం భరించలేక మనస్థాపానికి గురై మనోవేదనతో తన చేనులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదు తీసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మీ మీద ఆధారపడ్డ కుటుంబం ఇలా క్షణికావేశంతో ఆలోచన లేకుండా ఆత్మహత్యలు చేసుకుంటూ పోతే అనాధలుగా బతుకు భారంతో బ్రతకావాల్సి వస్తుందని తెలియజేశారు. ఇటువంటి ఆలోచనలను రానీయకుండా మనిషి మనుగడ సాగించాలని హితువు పలికారు. ప్రతి దానికి ఆత్మహత్యలే పరిష్కారం కాదని అన్నింటికీ సమాధానం సమాజం వద్ద తప్పకుండా లభిస్తుందని తెలియజేశారు.

## మే మాసంలోనే జొన్నలు పూర్తిగా కొనుగోలు చేయాలి

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో మే 13, (ప్రజా జ్యోతి)** జూన్ మాసంలో వ్యవసాయ పనులు మొదలుకానున్న నేప థ్యంలో రైతులు పండించిన జొన్న పంటను మే మాసం లో పే పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారులకు సూచిం చారు. సాత్నాల మండల కేం ద్రంలోని జోన్నల కొనుగోలు కేం ద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడి వా రి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ జొన్నల కొనుగోలుపై అసెంబ్లీలో మాట్లా డంతో పాటు వ్యవసాయ శాఖ మంత్రి కి విన్నవించడం జరిగిం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇ బ్బందుల్లో ఉన్నప్పటికీ జిల్లా లో రైతులు పండించిన జొన్న లను కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చిందని తెలిపా రు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 30 నుండి 35 వేల క్విం టాళ్లు మాత్రమే కొనుగోలు చే యడం జరిగిందని, అకాల వ ర్షాల నేపద్యంలో త్వరితగతిన కొనుగోలను పూర్తి చేయాలని కోరారు. త్వరలో కలెక్టర్, మా ర్ఖెడ్ అధికారులతో సమావే శం ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలను పెంచేందుకు కృషి చేస్తానని అన్నారు. మహారాష్ట్ర నుండి తెచ్చిన జొన్నలను కొం దరి రైతుల పేరిట అమ్ముతు న్నారనే సమాచారం అందింద ని, ఇలా చేస్తే మన రైతులే నష్ట పోతారని తెలిపారు. ఇప్పటికే పలు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చే శామని అన్నారు. రైతులు త మ గ్రామానికి ఇచ్చిన తేదీల ప్ర కారం, ప్రభుత్వ నిబంధనల మేరకు జొన్న పంటను తీసుకు వచ్చి విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమం లో నాయకులు సుభాష్, అశో క్ రెడ్డి, సంతోష్, సన్నీ, శివ తదితరులున్నారు.

# ఆటలతోనే ఆహ్లాదం..

**శారీరక దారుఢ్యానికి వ్యాయామం అవసరం...**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**నేరడిగొండ పీఎస్ ఆవరణలో చిల్డ్రన్ పార్క్ ప్రారంభం**

**చిన్నారులతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపిన జిల్లాఎస్పీ**

**బాలలే భారత భవిత**

**మంచి అలవాట్లు ఆలోచనలతో ఉత్తమ పౌరులుగా**



**బోథ్, మే 13 (ప్రజా జ్యోతి)** చిన్నారులకు ఆటలు వ్యాయామంతోనే ఆహ్లాదం శారీరకదారుఢ్యం లభిస్తాయని చిన్ననాటి నుంచే ఈ అభిరుచిని అలవర్చడం ద్వారా శారీరక మానసిక స్థాయిల్లో పరిపూర్ణత చేకూరుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం నేరేడిగొండ పోలీస్ స్టేషన్ నందు ప్రత్యేకంగా చిన్నపిల్లల పార్కును ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ కలిసి ప్రారంభించారు. పిల్లలకు ఆటవిడుపుగా ఉండే విధంగా చిల్డ్రన్ పార్కును అందుబాటులోకి తేవడం శుభ సూచకమన్నారు. పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ లో నివసించే పిల్లలతోపాటు బయటి విద్యార్థినీ విద్యార్థులు ఈ చిల్డ్రన్ పార్కును వినియోగించుకోవచ్చని స్పష్టంచేశారు ప్రతిరోజు దినచర్యగా ఆటలను ఆడుతూ, వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులతో కొంత సమయం ఉల్లాసంగా గడిపారు. పిల్లలతో సంభాషిస్తూ నిరంతరం విద్యపై ఆసక్తిని పెంపొందించుకుంటూ ఆటల పట్ల కూడా అభిరుచి పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడా సీఐ ఈ భీమేష్, ఎస్సై ఎల్. శ్రీకాంత్, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, వారి అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సంస్కృతి సంప్రదాయాన్ని కాపాడుతూ రాజకీయంగా ఎదగాలి

**మంత్రి సీతక్కతో పాటు పలువురి ప్రముఖుల వెల్లడి**

**ముగిసిన తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమావేశం**

**ఖానాపూర్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండల కేంద్రంలో గల హరిత రిసార్ట్ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశం ఈనెల 11వ తేదీ నుండి 13 తేదీ వరకు తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమావేశం నేటితో ముగిసింది. నేడు సంస్కృతి, సంప్రదాయాలు ఆదివాసీలు గిరిజనులు అన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపై విస్తృతంగా సమావేశం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రి, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలకు, ఏఐసీసీ సభ్యులు, రాష్ట్ర ఛైర్మన్ లకు, ప్రజా ప్రతినిధులకు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు సర్టిఫికేట్లు అందజేశారు. చివరి రోజైన మంగళవారం జరిగిన సమావేశంలో ఏఐసీసీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు కొప్పుల రాజు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ , ఎమ్మెల్సీ దండే విఠల్ ఏఐసీసీ జాతీయ ట్రైనింగ్ కన్వీనర్ రాహుల్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి నిర్మల్ డీసీసీ శ్రీహరి రావు మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# జిల్లాలోని దాబాల్లో గ్రామ బెల్ట్ మద్యం షాపుల్లో పోలీసుల విస్తృత తనిఖీలు దాడులు

**మద్యం ప్రియులకు కౌన్సిలింగ్ వార్నింగ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 13 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పట్టణ కేంద్రంతో పాటు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సైతం ధాబాలు బెల్ట్ షాపులపై ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీసులు మంగళవారం సాయంత్రంనుండి రాత్రి వరకు తనిఖీలు నిర్వహించారు నిబంధనలకు వ్యతిరేకంగా దాభాల్లో మద్యం విక్రయించడానికి సమయసారం లేకుండా హొటల్లు దాబాలు తెరిచి ఉండడం చట్టరీత్యా నేరమన్నారు అడ్డు అదుపు లేకుండా పల్లెల్లో మద్యం బెల్టు షాపుల ద్వారా ఇతరత్రా దుకాణాల్లో కూడా మద్యాన్ని అమ్మడం వల్లే ప్రమాదాలకు కారణం అవుతుందని పోలీసులు దాబాల్లో బెల్ట్ షాపుల్లో గల మద్యం ప్రి యులకు కౌన్సిలింగ్ చేసి వార్నింగ్ ఇచ్చారు ముఖ్యంగా వేసవి సెలవుల వల్ల పల్లెల్లో పట్టణాల్లో సందడి పెరిగిందని దీంతో విందు వినోదాలు జరుపుకోవడం పరిపాటయిందని అన్నారు మైనర్లు మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని దీనిపై వారి తల్లిదండ్రులకు కౌన్సిల్ తో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు జిల్లాలో జరిగిన తనిఖీల్లో రూరల్ పోలీస్ స్టేషన్ సిఐఎస్ఐ తో పాటు పట్టణ సిఐఎస్ఐలు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు దాడులు తనిఖీలు చేసిన పరిస్థితులను ఎప్పటికప్పుడు ఎస్పీ జానకి షర్మిల ఎఎస్పీ రాజేష్ మినాలకు పోలీసులు వివరించారు నిబంధన నిబంధనలకు అతిక్రమించి నిర్వహణతో పాటు మద్యం ప్రియులు దాబాల్లో పాల్గొనడం చట్ట వ్యతిరేక చర్యగా భావించాలన్నారు



## మంచి మనసుకు మారుపేరు..

# రాజు యాదవ్

బోథ్ మార్కెట్ యార్డులో అన్నదాతలకు నిత్యం అన్నదానం
పంటలు ముద్దే అమ్మే సమయంలో పస్తులు వద్దు
అమ్మే సమయంలో ఆకలి అవస్థలకు అతను చెక్
జొన్నల కొనుగోలు ఉన్నన్ని రోజులు అన్నదాన కార్యక్రమం
పంటలను అమ్ముకోవడం పండుగగా మార్చిన రాజు
అన్నదాత సుఖీభవ అంటూ అభినందనలు ఆశీర్వాదాలు
శభాష్ రాజు యాదవ్
మంచి మనసున్న రాజు
బోథ్ ప్రాంత రైతులు



**బోథ్, మే 13 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో రైతులకు నిత్య అన్నదాన కార్యక్రమం ఆరవ రోజుకు చేరుకుని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పలువురు అన్నదాతలు మాట్లాడుతూ పండిన పంటలను అన్నదాతలు అమ్మే సమయంలో ఆకలి అవస్థలు పడకూడదని ఉద్దేశంతో రైతుల కడుపు నింపడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. పంటలు ముద్దే అదే సమయంలో పస్తులు వద్దు పంటలను అమ్ముకోవడం పండుగల మార్చిన ఘనత రాజు యాదవ్ దని కొనియాడారు. ముఖ్యంగా మంచి మనసు మానవత్వంతో మనసున్న రాజు యాదవ్ అని ఆయన సేవకు శభాష్ అంటూ అన్నదాతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, తహసీల్దార్ సుభాష్ చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్రార్, సొసైటి డైరెక్టర్ కసిరె పోతన్న కాంగ్రెస్ నాయకులు అబుద్, గడ్డల నారాయణ, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ మే 13 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు జర్నలిస్ట్ అన్నారు.సమాజంలో జరుగుతున్న సంఘటనలను చేరవేయడంలో జర్నలిస్ట్ నిత్యం కృషి చేస్తున్నారన్నారు. పెన్నునే ఆయుధంగా చేసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను రూపుమాపడంలో విలేకరుల పాత్ర కీలకమైందని తెలిపారు జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టు కుటుంబానికి అందేలా చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ నారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిలివేరి నరసయ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల సమస్యల పరిష్కారంకై మా భూమి రథయాత్ర

### బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మ హరాజ్

**ఇచ్చోడ రూరల్ మే 13, (ప్రజా జ్యోతి)** అణగారిన వర్గాల సమస్యల పరిష్కారంకై లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర చేపట్టి నట్లుగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ, ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కన్వీన ర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. మంగళవారం ఇచ్చో డ మండలంలోని మొక్రా బి గ్రా మానికి చేరుకున్న లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర చే రుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. 10 శాతం లేని రె డ్డి, రావులు తెలంగాణాలో అ ధికారాన్ని శాసిస్తున్నారని ఆరో పించారు. అందుకే బీసీ ఎస్సి ఎస్టీలకు అధికారం సాధిం చేం దుకు మా భూమి రథయాత్ర చేపట్టినట్లుగా పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తెలుసు కొని కలెక్టర్, ముఖ్యమంత్రితో పరిష్కరింప జేసేందుకు 12వే ల గ్రామల్లో వినతి పత్రాలు స్వీ కరించడమే కాకుండా స్వయం గా ప్రజల భాదలు తెలుసుకుం టున్నట్లుగా తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా బీసీ ఎస్సి ఎస్టి లు దయనీయ పరిస్థితుల్లో బ్ర తుకుతున్నారని ఆవేదన వ్య క్తం చేశారు. భూమిలేదు ఇండ్లు లేవు విద్య, వైద్యం, ఉపాధి అ సలే లేదని అన్నారు. బీసీ, ఎ స్సి, ఎస్టిలకు అధికారంతో పా టు సమస్త హక్కులు సాధించేందుకు ఈ ప్రజాయాత్ర మా భూమి రథయాత్ర చేపట్టినట్లు గా తెలిపారు.ఈకార్యక్రమంలో బీసీ ఎస్సి ఎస్టి జే ఏ సి రాష్ట్ర నాయకులు అన్నెల లక్ష్మణ్, చిన్న లక్ష్మణ్, అశోక్, భూమ న్న, నరేష్, తదితరులు పాల్గొ న్నారు.



## రాజీవ్ యువ వికాస్ రుణాలపై మండల స్థాయి బ్యాంకర్లతో సమావేశం



**ఖానాపూర్ మే 13( ప్రజా జ్యోతి)** ప్రభుత్వం తలపెట్టిన రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల ఎంపిక విధి విధానాలకై మండల స్థాయి బ్యాంకర్లతో మండల స్పెషల్ అధికారి జీవరత్నం మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండలంలోనివివిధ గ్రామాల్లో ఎంపికైన రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల సిబిల్ వెరిఫికేషన్ వెంటనే చేపట్టాలని ఎంపికైన లబ్ధిదారుల సంబంధించిన పాన్ కార్డు ఆధార్ కార్డులు అవసరమైనట్లయితే తెలుపాలని ప్రత్యేక అధికారి జీవ రత్నం అన్నారు సమావేశంలో ఎంపీడీవో సునీత మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ ఎంపీ ఓ రత్నాకర్ రావు ఖానాపూర్ ఎస్బిఐ మేనేజర్ రిషికేష్ గౌడ్ తో పాటు పలువురు బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు

## నేడు ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యఅతిథిగా నిర్మల్ జిల్లాకు రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకులుగా నియమితులైన చంద్రశేఖర్ గౌడ్, ఎండి.అవేజ్ ఆదిలాబాద్ జిల్లాకు రాష్ట్ర పరిశీలకులుగా తహర్బిన్ హందన్ హాజర్ కానున్నారని అన్నారు గ్రామ పట్టణ వార్డు మండల బ్లాక్ స్థాయి అధ్యక్షుల ఎన్నిక విధివిధానాలు ఇతర పార్టీ అంశాలపై చర్చించడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు ఈ పార్టీ సమావేశంలో ఖానాపూర్ నియోజకవర్గం లోని అన్నిమండలల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నియోజకవర్గం స్థాయి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గం, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, అర్బన్ బ్యాంక్ చైర్మన్లు, డైరెక్టర్లు, పీసీసీ ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ ,మెంబర్లు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ లు, గ్రామస్థాయి నుండి నియోజకవర్గం స్థాయి ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు తప్పక పాల్గొనాలని స్థానిక ఎమ్మెల్యేబొజ్జు పటేల్ ప్రకటనలో కోరారు



## దుర్గా నగర్‌లో ఘనంగా ప్రారంభమైన శక్తిపీఠం బ్రహ్మోత్సవాలు

### పాల్గొన్న అదిలాబాద్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో మే 13, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ లోని దుర్గా నగర్ లోని నవ దుర్గామాత శక్తిపీఠం బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగాప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా ఎమ్మెల్యే పాయల శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా కలశా లతో శోభాయాత్ర నిర్వహించా రు. అమ్మవారి దయ వల్ల ప్రజ లు సుఖసంతోషాలతో ఉండా లని ఎమ్మెల్యే వేడుకున్నారు. ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఆల య పూజారి కిషన్ మహారాజ్ ను ఈ సందర్భంగా అభినందిం చారు.



## అర్ధరాత్రి బిర్సాయి పేట్ అటవిని సందర్శించిన బోథ్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో మే 13, (ప్రజా జ్యోతి)** ఉట్నూర్ మండలంలోని బిర్సాయి పేట్ రిజర్వ్ ఫారెస్ట్ ను బు ద్ధ పూర్ణిమ సందర్భంగా అర్ధ రాత్రి అధికారులతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంద ర్శించారు. మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ (మూన్ లైట్) చందమామా వెలుగులో అధి కారులతో కలసి అడవిలో న డుచుకుంటూ అధికారులు జం తువుల కోసం ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. వీరితో పాటు వివిధ మండలా ల నాయకులు, ఇచ్చోడ మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి,విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి, కేదారేశ్వ ర్ రెడ్డి, రాహుల్ ముండే, ఇంద్ర వెల్లి మాజీ ఏ ఎం సీ చైర్మన్ శ్రీరామ్ నాయక్,రమాకాంత్ తదితరులు ఉన్నారు.


# మోతాదును మించి రైతులు ఎరువులు వాడకూడదు





## జిల్లా కలెక్టర్ రాజర్షి షా
## సిరీస్ అన్నలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**ఆదిలాబాద్ బ్యూరో మే 13, (ప్రజా జ్యోతి)** రైతులు వ్యవసాయ భూము ల్లో మోతాదుకు మించి క్రిమి సంహారక మందులు, రసాయ నిక ఎరువులు వాడకూడదని, మోతాదుకు మించి ఎరువులు క్రిమిసంహారక మందులు వాడ డం వల్ల భూ సాంద్రత తగ్గు తోందని తద్వారా దిగుబడి మ రింత తగ్గుతోందని ఆయన పే ర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంక ర్ తెలంగాణ వ్యవసాయ వి శ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబా ద్ ఆధ్వర్యం లో మండలంలో ని సిరిసన్న గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అ దనపు కలెక్టర్ శ్యామలాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కృషి విజ్ఞాన కేంద్రం సమ న్వయకర్త డాక్టర్ ప్రవీణ్ కుమా ర్, వ్యవసాయ కళాశాల అసో సియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్ చౌ హన్, కె.వికే శాస్త్రవేత్తలు డాక్ట ర్ కే రాజశేఖర్, డాక్టర్ డి మో హన్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా రైతులను ద్దేశించి మాట్లా డుతూ వ్యవసాయం లో ఎరు వులను మోతాదుకు మించి వాడకూడదని, రసాయన పు రుగు మందులను తెగుళ్ల మం దులను విచక్షణ రహితంగా వాడకూడదని, నేటిని ఆదా చే సుకోవాలని, పంట వైవిధ్యాన్ని పాటించాలని, నాణ్యమైన వి త్తనాలను ఎంచుకోవాలని,విత్త న రసీదులను భద్రపరచు కోవా లని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణా న్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవ సాయ అధికారి సాయి తేజ, మండల ఉద్యాన వన అధికా రి, అలేఖ్య, మండల పశుసం వర్ధక అధికారి డాక్టర్ శ్రవణ్ కు మార్, మండల ఏపీడీవో,సబం దిత వ్యవసాయ విస్తరణ అధి కారులు, మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు, అ భ్యుద య రైతులు, తదితరులు పా ల్గొన్నారు.




**ఈరోజు భీమిని మండలంలోని రైతు వేదిక వద్ద జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ విడత ప్రజావేదిక కార్యక్రమంలో 2024 -2025 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూపాయలు ఖర్చు 40855176 కు గాను చిన్న చిన్న పొరపాటులకు సంబంధించి రికవరీలు పెనాల్టీలు మొత్తము 20432 రూపాయలుగా ప్రకటించడం అయినది.**

**ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారిగా డిఆర్డిఓ కిషన్ గారు మరియు డివిఓ కిరణ్ గారు అంబుడ్స్ మెన్ శివరాం గారు,, ఎంపీడీవో గంగామోహన్ ,ఏపీవో భాస్కర్ , ఈసీ రాజేంద్రప్రసాద్, ఎస్ఆర్పి కుమార్ , డిఆర్పీలు టిఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.**




# సార్వత్రిక సమ్మెలో ప్రతీ కార్మికుడు పాల్గొనాలి

## ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సిర్రాదేవేందర్
## సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్స్ విడుదల

**ఆదిలాబాద్ బ్యూరో మే 13, (ప్రజా జ్యోతి)** ఈ నెల 20 న చేపట్ట బోయే దేశ వ్యాపిత సర్వత్రిక సమ్మె కు అన్ని రంగాల్లో పనిచేస్తున్న సంగటిత ఆ సంగటిత కార్మికు లు పెద్ద ఎత్తున పాల్గొని విజ యవంతం చేయాలని ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు లు పిలుపునిచ్చారు. మంగళవారం ఏఐటీయూసీ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కా ర్యదర్శి సిర్ర దేవేందర్ ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్రంలోని ఏఐ టీయూసీ జిల్లా కార్యాలయం భూక్తపూర్ లో ఈ నెల 20 న చేపట్టబోయే దేశ వ్యాపిత సా ర్వత్రిక సమ్మె వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఈ సంద ర్భంగా సిర్రా దేవేందర్ మాట్లా డుతూ ఈ నెల 20 న దేశ వ్యాపితంగా అన్ని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు, రైతు సంఘా ల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభు త్వం తీసుకోచ్చిన కార్మిక వ్యతి రేక 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసి, కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు మానుకో వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె లో దాదాపుగా 55 కోట్ల కార్మికులు పాల్గొన బోతున్నార న్నారు. ఆదిలాబాద్ జిల్లాలో కూడా మున్సిపల్, కార్మికులు రిమ్స్, కార్మికులు సివిల్ సప్లై, కార్మికులు అంగన్వాడీ, ఆశ, కార్మికులు, ఆటో, బీడీ, సిసిఐ, బ్యాంకింగ్, సిడబ్ల్యుసి, కార్మికు లు, తో పాటు ఇతరత్రా రంగా ల్లో పని చేస్తున్న సంగటిత, ఆ సంఘటీత కార్మికులు, రైతు లు పాల్గొనబోతున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 100 సంవత్సరాలకు పైగా కా ర్మికులు ఎన్నో పోరాటాలు, ప్రా ణత్యాగాలు చేసి సాధించుకు న్న 44 చట్టాలను, రద్దు చేసి 4 కోడ్ లుగా తీసుకరావడం జరు గుతుందన్నరు. అంటే సామాన పనికి సమాన వేతనం అడిగే హక్కు, సమ్మె చేసే హక్కు, సం ఘం పెట్టుకునే హక్కు, ఇలా చె ప్పుకుంటా పోతే కార్మికులు పో రాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం తో పాటు 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతుందన్నా రు. కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేయడం అంటే దేశం లో అన్ని రంగాల లో పని చేస్తున్న 55 కోట్ల కార్మి కులను మోసం చేసి ఆధాని, అంబానీ పెట్టుబడి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్ప నంగా అప్ప చెప్పి కార్మిక వర్గా న్ని బానిస యుగానికి తీసుకు పోయే కుట్రలు చేస్తుందన్నారు. ఈ కుట్రలను కార్మిక లోకం తి ప్పి కొడతారని,కేంద్ర ప్రభుత్వం ను హేచ్చరించారు. ఈ కార్య క్రమం లో ఏఐటీయూసీ తెలం గాణ, మెడికల్ కాంట్రాక్ట్ వర్క ర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం డి ముజీబ్, మె డికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూ నియన్ జిల్లా నాయకులు ఎం డి ఖాసీం, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ కె అఫ్రోజ్, బిఓసి జిల్లా నా యకులు టాక్రె మహేందర్, ఎస్ కె సలీం, ఎస్ డి జమీల్, రిమ్స్ నాయకులు అబ్దుల్ అలీం, త దితరులు పాల్గొన్నారు.